తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

ఈరోజు నిర్ణయం - భవిష్యత్తుకు రక్షణ



మాదక ద్రవ్యాలు మీ ఆరోగ్యాన్ని మీ కుటుంబాన్ని, నీ కలలను నాశనం చేస్తాయి.

మాదకద్రవ్యాలు ఏమిటి ?

గంజాయి, బ్రౌన్ షుగర్, కొకైన్, హెరాయిన్, టాబ్లెట్లు, ఇతర మత్తు పదార్థాలు, మత్తును కలిగించే వాటిని మాదకద్రవ్యాలుగా భావించి వాటికి దూరంగా ఉండాలి.

ఒక్కసారి అలవాటు – జీవితాంతం బానిసత్వం

మాదకద్రవ్యాల వల్ల కలిగే హానులు

మెదడుపై ప్రభావం
గుర్తుంచుకునే శక్తి తగ్గడం, బుద్ధి మందగించడం, ఆలోచనా శక్తి దెబ్బతినడం.

శరీరంపై ప్రభావం
గుండె జబ్బులు, క్యాన్సర్, కిడ్నీ దెబ్బతినడం, రోగనిరోధక శక్తి తగ్గడం.

మానసిక ప్రభావం
ఆందోళన, నిరాశ, ఒంటరితనం, ఆత్మహత్య ఆలోచనలు.

కుటుంబం & సామాజిక ప్రభావం
కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలు, చదువు/ఉద్యోగ సమస్యలు, సమాజంలో అవమానం.

జాగ్రత్త సూచనలు



- ఆకస్మికంగా డబ్బు అవసరం అవడం
- చదువులో ఆసక్తి తగ్గడం
- స్నేహితులు, కుటుంబం నుండి దూరం కావడం
- నిద్రలేమి లేదా అధిక నిద్ర
- కళ్ళు ఎర్రగా, బరువు తగ్గడం
- మానసిక ఒత్తిడి, కోపం పెరగడం
- అనుమానాస్పద వస్తువులు, ప్యాకెట్లు కలిగి ఉండడం

సహాయం అందుబాటులో ఉంది

మీరు లేదా మీకు తెలిసిన వారు మాదకద్రవ్యాలకు బానిసలైతే — సహాయం కోరండి.
డాక్టర్, కౌన్సిలర్ లేదా డి-అడిక్షన్ సెంటర్‌ను సంప్రదించండి.
కుటుంబంతో, స్నేహితులతో సమస్యలు పంచుకోండి.
మార్పు సాధ్యం – కొత్త జీవితం సాధ్యం!
సహాయం కోసం కాల్ చేయండి: 1933
సహాయం కోసం నార్కోటిక్స్ సంబంధిత హెల్ప్‌లైన్ (టోల్ ఫ్రీ).

మన ప్రతిజ్ఞ

నేను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటాను.
నా కుటుంబాన్ని, సమాజాన్ని రక్షిస్తాను.
మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని అవగాహన కల్పిస్తాను.
స్వచ్ఛమైన జీవితాన్ని గడుపుతాను.

మాదకద్రవ్యాలు కాదు మన లక్ష్యం
ఆరోగ్యం
ఆత్మవిశ్వాసం
అభివృద్ధి



చదువు మీద దృష్టి పెట్టండి.
క్రీడలు, వ్యాయామం చేయండి.
ధ్యానం, యోగా అలవాటు చేసుకోండి.
కుటుంబంతో సమయం గడపండి.
మంచి స్నేహాలను ఎంచుకోండి.

సమాచారం కోసం మీ సమీపంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించండి.

ధర్మసేవ, హైదరాబాద్.

డ్రగ్స్‌కు NO అంటే – జీవితానికి YES
ఈరోజే నో చెప్పండి, రేపటి మంచి జీవితానికి అవును చెప్పండి!

మాదకద్రవ్య రహిత సమాజం కోసం కలిసి కృషి చేద్దాం.